
# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ



**కుల్కచర్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీలో భాగంగా శనివారం కుల్కచర్ల పోలీస్ స్టేషనను పరిగి డిఎస్పి శ్రీనివాస్ సందర్శి ంచారు. స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలించి,సిబ్బంది విది నిర్వహణ, సమయ పాలన, క్రమశిక్షణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న కేసులు, ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. 2025 సంవత్సరం సందర్భంగా జరిగిన ఈ తనిఖీలో సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం కుల్కచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. ఎస్సై రమేష్, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

# గ్రామాలను సందర్శించిన కాడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి

**దౌల్తాబాద్,డిసెంబర్ 27,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్‌మండలంలోనిపలుగ్రామాలను శనివారం రోజుకడప్రత్యేకఅధికారి వెంకట్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగాదౌల్తాబాద్ మండలకేంద్రంలో,లొట్టిగుంట్ట తాండా, ర్యాలగుట్ట తాండా, బాలంపేట్, నర్సాపూర్ తదితర గ్రామాల్లో కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పర్యటించి ఆయా గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులగురించినూతన సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎఈ నాగేంద్ర, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల గురించి సూచిస్తున్న ప్రత్యేక అధికారి

# అడిషనల్ కలెక్టర్‌గా లింగ్యానాయక్ సేవలు భేష్

పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురాం రెడ్డి



అడిషనల్ కలెక్టర్‌నను సన్మానిస్తున్న పరశురాంరెడ్డి,తదితరులు

**పరిగి డిసెంబర్ 27 ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా లింగ్యా నాయక్ సేవలు మరువలేనివని పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురాం రెడ్డి అన్నారు.పదోన్నతి పొంది జిల్లా నుండి బదిలీ అవుతున్నా సందర్భంగా లింగ్యానాయక్‌ను పరశురాంరెడ్డి సన్మానించి శుభా కాంక్షలు తెలియ జేశారు. అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ వికారాబాద్ జిల్లా లో ముఖ్యంగా పరిగి ప్రాంత రైతులకు, ప్రజలకు ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఆత్మ డైరెక్టర్లుతౌర్యానాయక్,ప్రభాకర్‌రెడ్డి ,పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం..రూ.50వేల నష్టం



కాలిబుడిదైన వరిగడ్డివామును పరిశీలిస్తున్న ఎస్సై

**కొడంగల్,డిసెంబర్ 27ప్రభాతవార్త** : కొడంగల్ పురపాలక పరిధిలోని గుండ్లకుంట గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరిగడ్డి నిప్పంటించడంతో ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తిత్తని సాయప్ప తెలిపారు.గత 25 రోజుల క్రితం పెద్ద వరికుప్పను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని వాపోయారు.ఈ క్రమంలో పశువులకు మేత లేకపోవడంతో ఇటీవల డబ్బులు పెట్టి వరిగడ్డిని కొనుగోలు చేశానని మళ్ళీ వరిగడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ప్రభుత్వం నాన్యయం చేయాలని బాధితుడు సాయప్ప కోరారు.

# 6 గురు కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్ వేటు

**ధారూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేసిన 6 మంది కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్ వేటు పడింది. ధారూర్ మండల పరిధిలోని దోర్నాల గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలరాజు, రవీందర్ రెడ్డి, షేక్ నజీర్, మల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు సస్పెండ్ చేశామని శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ ఆదేశాల మేరకు తక్షణమే పార్టీ సభ్యత్వం రద్దు చేయడం జరిగిందని, పార్టీ పేరుతో చిహ్నంతో సమావేశాలలో సంబంధం లేకుండా ఉండాలని ఆదేశించారు. పార్టీ క్రమశిక్షణ కాపాడడం పార్టీ ప్రతిష్ట ను నిలబెట్టడం దృష్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇకముందు ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఎత్తిపోతలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యం

-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




**పరిగి రూరల్ డిసెంబర్ 27ప్రభాతవార్త**

పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందోదని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాసమావేశంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డిమాట్లాడారు..ఎత్తిపోతలప్రాజెక్టునుకాంగ్రెస్ నాయకులే అడ్డుకుంటున్నారని, 90 శాతం బిఆర్ఎస్ హయాం లో పూర్తయిన ప్రాజెక్టును మిగతా పది శాతం పూర్తి చేసి వ్యవసాయ రైతులకు నీళ్లను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టు పనుల పై దృష్టి సారించకుండా మాయ మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ను పూర్తి చేసేవిదంగా పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనీ యెడల గ్రామస్థాయి, మండల స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మొండి వైకరిని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిపిస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతర పోరాటాలు

**కొడంగల్,డిసెంబర్ 27ప్రభాతవార్త** : ప్రజా సమస్యలపై సీపీఐ పార్టీ నిరంతర పోరాటాలు కొనసాగిస్తు ప్రజాస్వామ్య స్థాపన కోసం అశేష త్యాగాలు చేసిందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌రుమార్ అన్నారు.బ్రిటీష్ సానమ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి,దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది వీరులను త్యాగం చేసిన చరిత్ర భారత కమ్యూనిష్టు పార్టీ(సీపీఐ)కి ఉందని చెప్పారు.సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్ కేంద్రంలో ఆయన పార్టీ జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూదేశంలోఉన్నకార్మికులు ,కర్షకులను ఏకంచేసిపెద్దఎత్తున ఉద్యమంచేసిన పార్టీ సీపిఐ అన్నారు.దేశంలో 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఏకైక పార్టీసిపిఐ అనికార్మికులు,రుఐతులు, విద్యార్థి,యువజనుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని కొనియాడారు.నాటి నుండి నేటివరకు పేద మద్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తు అనేక పోరాటాలకు రూపకల్పన చేసిందని అన్నారు..పార్టీ నాయకులు సావిత్రమ్మ,రాములమ్మ,మైబల్లి,వెంకటప్ప,గోవింద్,పాండ్యానాయక్ పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్ల ధర్నా

**ఆశావర్కర్లపై వేధింపులు అరికట్టాలి**
**ఆశాలతో ఆన్‌లైన్ పనులు చేయించవద్దు**
**తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్**
**జిల్లా అధ్యక్షురాలు,కార్యదర్శిల డిమాండ్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్ల ధర్నా జరిగిన దృశ్యం

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి,డిసెంబరు 27, ప్రభాతవార్త**

ఆశా వర్కర్లపై వేధింపులను అరికట్టాలని, ఆశాలతో ఆన్‌లైన్‌పనులుచేయించవద్దని,కనీసవేతనం ఇవ్వాలని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్‌జిల్లా అధ్యక్షురాలు డి.అనిత, కార్యదర్శి ఎం. ంవతి కళ్యాణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శిలు డి.అనిత, ఎం. రేవతికళ్యాణిలు మాట్లాడుతూ ఆశవర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఆశవర్కర్లపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని, ఆశాలతో ఆన్‌లైన్ పనులు అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దుర్భాష లాడుతున్న సంబంధితఅధికారులపై తగు చర్యలు తీసుకోవా లన్నారు. ఆశవర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో లెప్రసీ సర్వే చేసిన ఆశావర్కర్లకు పెండింగ్‌లో ఉన్న డబ్బులను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ డబ్బులు విడుదల చేసే వరకు లెప్రసీ సర్వే చేయమని వారు స్పష్టం చేశారు. ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించటం లేదని వారు విమర్శించారు. పనిభారం పెరగటంతో పాటు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగ పెరిగి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు, చాలీ చాలని పారితోషికాలతో అనేక రకాలుగ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం అదనంగా చెల్లించే డబ్బులు కూడ ఎగ్గొట్టాలని చూడటం దారుణమని,బిఎల్ఓ,కులగణన సర్వే చేసిన ఆశాలకు జిల్లాలోడబ్బులుఇప్పటికీ అందలేదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఆశాలకుఆన్‌లైన్ పనికి అవసరమైన ఫోన్,నెట్‌రీచార్జి, పెన్సిల్, పేపర్,పెన్ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. జిల్లా సిఐటియు కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ ఆశాలతో ఆన్‌లైన్ పనిపై చేసే వేధింపులు మానుకోవాలని, లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాలానగర్ పిహెచ్‌సిలో ఏడుగురు ఆశాలకు అక్టోబరు వేతనం వేయాలని, దుర్భాషలాడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి ముందుగా ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ఆశావర్కర్ల యూనియన్ నాయకులు పాల్గొని వినతిపత్రాన్ని అందజేశారు.ఈధర్నాకార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పద్మ,కోమలత, రాధ, శంకరమ్మ, ప్రవీణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, జిల్లా సిఐటియు నాయకులు ఎం.నరేశ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్..



రైల్వేఫ్లైఓవర్ బ్రిడ్జీపనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**-అసంపూర్తిగా పాలమూరు-రంగారెడ్డి పనులు**
**-వికారాబాద్ పర్యటనలో సర్కార్ తీరుపై**
**మండిపడ్డ మాజీ మంత్రి సబితారెడ్డి**

**వికారాబాద్,డిసెంబర్27,ప్రభాతవార్తః**

ప్రజా సమస్యలు గాలికొదిలేశారని, సీఎం సొంత జిల్లా అయినప్పటికీ వికారాబాద్ అభివృద్ధికి నోచుకోవడం లేదని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పనులు, సివరేజ్ ట్యాంకు నిర్వహణ, పార్కులు, ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య సదుపాయాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, సీఎం సొంత జిల్లా అయినప్పటికీ కోడంగల్ నియోజకవర్గాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని,మిగతా3నియోజకవర్గాల అభివృద్ధి విస్మరించారని విమర్శించారు. మూసీ సుందరీకరణ పేరుతో గొప్పలు చెప్పుకొనే ముఖ్యమంత్రి కి మూసీ పుట్టిన స్థలం వికారాబాద్‌లో శుద్ధ జలాలకు బదులు మురుగు నీటి జలాలు మూసీ నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని గమనించడం లేదని పేర్కొన్నారు.

మూసీ నదిలో మురుగు నీటిని శుద్ధి చేసి వదలాలనే ఉద్దేశంతో సివరేజ్ ట్యాంకులను ఏర్పాటు చేసి, మురుగు నీరును శుద్ధి చేసి వదలాలని నాడు కేసీఆర్ సివరేజ్ ట్యాంకులను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం సివరేజ్ ట్యాంకుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నేరుగా మూసీ నదిలో కలువడం జరుగుతుందని తెలిపారు. కిడ్నీ వ్యాదిగ్రస్తుల సౌకర్యార్థలం ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లలో సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, వారి గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి వినపడటం లేదా అని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు లేక కిడ్నీ రోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వికారాబాద్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని, ఆ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పైన కుట్రలు మాని, నిర్మాణ ప నులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి దారుణంగా ఉందని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన సెంట్రల్ డ్రగ్ స్టోర్, డయాలసిస్ సెంటర్, డయాగ్నస్టిక్స్ సెంటర్, బ్లడ్ బ్యాంకు లలో ఫ్రిడ్జ్, బ్లడ్ సేకరించటానికి అవసరమైన పరికరాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పథకం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా గర్భవతులు, బాలింతల సంరక్షణ కోసం ప్రభుత్వ వాహనాలు పెట్టి ఇంటి నుండి ఆసుపత్రికి తీసుకు వచ్చి, అవసరం అయినా అన్ని పరీక్షలు ఉచితంగా చేసి, తిరిగి వారిని ఇంటి దగ్గర దింపే వారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో దాదాపు 100 కోట్ల వ్యయంతో మంజూరైనటువంటి రైల్వే బ్రిడ్జి నిర్మాణ ప నులు రెండు సంవత్సరాలు ముగిసిన ఇంకా నత్త నడకన సాగుతూనే ఉన్నాయని అన్నారు. బ్రిడ్జి ప నులలో వేగం పెంచి తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, టీఎస్‌ఈడబ్లూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జనగాం పాథమికోన్నత పాఠశాలలో నీటి ఘోష

**.కనీసం తాగడానికి, ప్లేట్లు కడుగడానికి నీళ్ల కరువు**
**..నీటిని ఇంటి నుంచి తెచ్చుకుంటున్న విద్యార్థులు**
**..పర్యవేక్షణలేని విద్యాశాఖ అధికారులు !**




**పెద్దేముల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాలు సంబందిత అధికారుల నిర్లక్షం కారణంగాఆశయం నీరు గారిపోతున్నాయి. ఇందుకు ఉదహరణగా పెద్దేముల్ మండలం జనగాం ప్రాథమికోన్నత పాఠశాలను చెప్పుకోవచ్చు, పాఠశాలలో సుమారు 77 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే గత 20 రోజులుగా పాఠశాలలో నీరు రాక విద్యార్థులు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు.మద్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు తాగడానికి, ప్లేట్లు కడగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు తాగడానికి, ప్లేట్లు కడగడానికివిద్యార్థులు ఇంటి నుంచే నీటిని తెచ్చుకుంటున్నారు.

అంతేగాకుండా వంట చేయడానికి కూడా మంచి నీరు లేకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు కిలోమీటరు మేర నీటిని మోసుకు రావలసిన పరిస్తితి దాపురించింది. పాఠశాలలో మంచి నీటి సమస్య తలెత్తనప్పటికి సంబందిత అధికారులు కనీసం పాఠశాలవైపు కన్నెతి చూడకపోవడం వారి నిర్లక్షానికి నిదర్శనంగా చెప్పవచ్చు. కాగా ఇదే విషయంపై మండల విద్యాదికారి నర్సింగ్‌రావును వివరణ కోరగా పాఠశాలలోఉన్న నీటి సమస్య తనకు తెలియదని, ప్రధానోపాద్యారాలితో మాట్లాడుకోండని నిర్లక్షపు సమాదానం ఇచ్చారు. దీంతో ప్రదానోపాధ్యాయురాలికి వివరణ కోరగా మంచినీటి సమస్య గ్రామంలో ఉందని, అందువల్లనే పాఠశాలకు నీరు రావడంలేదని ఆమే బదులిచ్చారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పాఠశాలలో తలెత్తిన నీటి సమస్యను పరిష్కరించే విధంగాచర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాకు చాదర్ సమర్పణ**

**షాద్‌నగర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** భక్తులపై ప్రజలందరిపై హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అజ్మీర్ లోని హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా కోసం చాదర్ ను భక్తుల సమక్షంలో సమర్పించారు. ఈ చాదర్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా అజ్మీర్ దర్గాకు తీసుకు వెళ్తున్నట్లు నిర్వాహకులు సయ్యద్ హబీబ్, మహమ్మద్ హమీద్, జాంగిర్ సయ్యద్ షబ్బీర్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ముబారక్ అలీఖాన్ పాల్గొన్నారు.



# హై స్పీడుగా హైస్కూల్ నిర్మాణ పనులు

**(నందిగామ, డిసెంబర్ 27, ప్రభాతవార్త):** నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం తో హై స్కూల్ బిల్డింగ్ నిర్మాణం పనులు వేగం పుంజుకుంది. మట్టితో బెస్మెట్ నింపి పిల్లర్స్‌లేపి స్లాబ్‌కుసిద్ధం చేశారు.

అన్ని.మౌలికసదుపాయాలతోసకల సౌకర్యాలతో నిర్మాణ పనులు వేగవంతం చేశారు.

# గంజాయి మత్తులో దొంగతనాలు

**పగలు డ్రైవర్లు.. రాత్రి దొంగతనాలు**
**బ్యాటరీలు కాజేసి, జల్సాలు..**
**ఇద్దరు దొంగలను పట్టుకున్న ఇన్స్పెక్టర్ ప్రసాద్**

**నందిగామ, డిసెంబర్ 27, ప్రభాతవార్త):**

నిలిపి ఉంచిన వాహనాల నుండి బ్యాటరీలను దొంగిలిస్తూ . పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు జల్సా రాయులను (ఇద్దరు దొంగలను) నందిగామ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ నేతృత్వంలో పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కొత్తూరు మున్సిపల్ పట్టణానికి చెందిన రోహిత్ కుమార్ (22), బీహార్ రాష్ట్రానికి చెందిన శివం సింగ్ (25) ఇద్దరు ప్రైవేట్ డ్రైవర్ల ను అదుపులోకి తీసుకొని తీగ లాగితే డొంకంతా కదిలింది. ఆ ఇద్దరు స్నేహితులకు మద్యం గంజాయి అలవాటు ఉంది. పొద్దస్తమానం డ్రైవింగ్ చేసిన ఆ డబ్బులు జల్సాలకు సరిపోయేవి కావు. సులభ మార్గంలో డబ్బులు సంపాదించడానికిపథకం వేసుకున్నారు. రాత్రి సమయంలోగ్రామాలలో తిరుగుతూ వాహనాల బ్యాటరీలను దొంగిలించడం అలవాటుగా మార్చుకున్నారు.

ఈ క్రమంలోఈ నెల 11 వ తేదీన అర్ధరాత్రి సమయంలో అప్పరెడ్డి గూడ గ్రామం వెళ్తుండగా వెంకటేశ్వర హ్యాచరిస్ వద్ద నిలిపి ఉన్న వాహనాల న్నుడి బ్యాటరీలు కాజేశారు. అప్పరెడ్డి గూడ, నర్సప్పగూడ గ్రామాలలో వాహనాల నుండి 11 బ్యాటరీలు కాజేసి వేరువేరు తేదీలలో అమ్ముకున్నట్లు వెల్లడించారు. గతంలో నందిగామ మండల కేంద్రంలో రెండు ట్రాక్టర్ల నుండి బ్యాటరీ దొంగిలించారు, సిడి తండా గ్రామపంచాయతీలో నిలిపి ఉంచిన ట్రాక్టర్ నుండి బ్యాటరీ దొంగలించారు, అంతిరెడ్డిగూడెంలో ఇంటి ముందు నిలిపి ఉంచిన ట్రాక్టర్ నుండి బ్యాటరీ దొంగిలించారు. రెండేళ్ల తర్వాత ఇద్దరు జల్సా రాయల ఆట కట్టించి కటకటాలకు నెట్టిన నందిగామ ఇన్స్పెక్టర్‌పిప్రసాద్ నేతృత్వంతో సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ పలువురు అభినందిస్తున్నారు.

# కొనసాగుతున్న సుంకిరెడ్డి కంటి వైద్య శిబిరం

**మాడ్గుల, డిసెంబరు28, ప్రభాతవార్త:-** ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ వైద్య శిబిరం రోజురోజుకు కంటి బాధితుల సంఖ్య పెరిగి విశేష ఆదరణ పొందుతోంది. గడిచిన ఏడురోజుల్లో దాదాపు5200 మంది శిబిరానికి హాజరు కాగా 3300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి నట్టు ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇన్చార్జి జైపాల్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా 2200 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా 172మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్‌కు ఎంపికైనట్టు వివరించారు. నెల 29 వరకు ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని



రేపటితో ఉచిత కంటి పరీక్షలు ముగియడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతూ, సరైన అవగాహన లేక, ఆర్థిక ఇబ్బందులతో కంటి సమస్యలను నిరక్ష్యం చేస్తున్న గ్రామీణ ప్రజలకు ఈ శిభిరం ద్వారా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేంద్‌రెడ్డి భరోసానిస్తున్నారని, ఈ శిబిరానికి వస్తున్న విశేషమైన స్పందన చూస్తుంటే సుంకిరెడ్డి అందిస్తున్న సేవల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి ప్రతీక అని తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ మాదుగుల ఇన్చార్జి సూదిని జైపాల్ రెడ్డి, సభ్యులురచ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, యాదయ్య, శేఖర్, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఏఐజీ ఆసుపత్రి వారు ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

## మోత్కుపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**కోట్‌పల్లి, డిసెంబరు, 27, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో శనివారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రి వైద్య అధికారులు డాక్టర్ దువ్వూర్, నాగేశ్వర్‌రావు, డాక్టర్ అనంద్ కులకర్ణి, అద్వర్యంలో ఉచిత వైద్య విబిరం నిర్వహించారు. ఇందులో లివర్ ఫంక్షన్ స్కానింగ్, రక్త పరీక్షలు, మరియు బిపి షుగర్ వంటి వాటికి మందులు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగాసర్పంచు అమృతమ్మ నారాయణ మాట్లాడుతూ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే స్వావలంబన సాధ్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్యశిబిరాలునిర్వహించిగ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతా మన్నారు. ఉప సర్పంచు పి, మాధవరెడ్డి, వార్డు సభ్యులు అమీర్‌పటేల్, ఆశావర్కర్లు రత్నమ్మ, వినోధ, పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తీర్చేందుకు సిద్ధం : అజీంపటేల్



**పూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గ్రామంలో మంచినీటి ఎద్దడిని తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీంపటేల్ పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సర్పంచ్ ధరక్షణ్ అజీంపటేల్ అద్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ఉన్నపాతబోరుబావిలో కొత్తబోరుమోటారును దించి, పైప్‌లైన్‌ను సరిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రణాళికబద్దంగా ఒక్కోటి నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. గ్రామస్తులు సిరాజ్, యూసూఫ్, నర్సింలు, పాల్గొన్నారు.

## ఎల్ఈడీ లైట్ల బహుకరణ

**తలకొండపల్లి డిసెంబర్ 27, ప్రభాతవార్త:**




గ్రామస్తులకు ఎల్ఈడీ లైట్లు అందజేస్తున్న నాయకులు రామచంద్రారెడ్డి

తలకొండపల్లి మండల పరిధిలోని చూపునుంతల గ్రామానికి ఉచితంగా ఎల్ఈడి లైట్లు మాలే మధుసూదన్ రెడ్డి కుమారులు బహుకరించినట్లు గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోరిక మేరకు తన తండ్రి జ్ఞాపకార్థంగా కుమారులు రామచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి లు కలిసి 120 ఎల్ఈడి లైట్లు, ఒకటి ఐమాక్స్ లైట్లు గ్రామానికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామాన్ని అని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆసన్న కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గుద్దుల మహేష్ రఘుపతి మల్లేష్ గౌడ్ రాజు చినుకుంట్ల యాదయ్య తదితరులున్నారు.

## గోడపత్రిక విడుదల




**జిల్లేడుచౌదరి గూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29 తేదీలలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు గోడపత్రికను శనివారం జిల్లేడు చౌదర్ గూడా మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలా మోహన్ నాయక్, మారోజు ప్రకాసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ లోని నెహ్రూ పార్క్ నుండి మాంగల్య ఫంక్షన్ హాల్ వరకు మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దినసరి సీతక్క, కొండ సురేఖ, ఎంపీలు కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి, మాజీఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనివారుకోరారు. ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, సునీత పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మోమిన్‌పేట్. డిసెంబర్27. ప్రభాతవార్త:** మోమిన్ పేట మండల పరిధిలోని చిన్న కొల్కుంద గ్రామంలో చాకలి నర్సింలు అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో నాతనంగా ఎన్నికైన సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ మృతురాలి కుటుంబానికి5వేయిల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కలిసి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు కలిసి మృతుని కుటుంబానికి అందజేశారు. గ్రామ పెద్దలు హన్మంత్ రెడ్డి, చెన్నారెడ్డి, జగన్నాథం, రాములు, నర్సింలు, బాగన్న, పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సత్కరిస్తున్న బాల్యస్నేహితులు

## సర్పంచ్‌లకి బాల్యమిత్రుల సత్కారం

**మాడ్గుల, డిసెంబరు28, ప్రభాతవార్త:-**

మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన కల్లు భాగ్యలక్ష్మీ తిరుపతిరెడ్డిని బాల్యమిత్రులు ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 పదవ తరగతి విద్యార్థులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ మిత్రురాలు ఇట్టీవల జరిగిన స్థానిక ఎన్నికలలో ఎనలేని ప్రజాభిమానంతో రంగారెడ్డి జిల్లాలోనే తృతీయస్థాయి మెజార్టీ సాధించి సర్పంచ్‌గా ఎన్నిక అయినందుకు ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు భాగ్యలక్ష్మి బాల్యస్నేహితులు పగడాల శ్రీశైలం, శేఖర్ గౌడ్, జగన్, చారీ, పార్వతీ, శిరీష, లక్ష్మీదేవి, సరిత, రాణి, షాహినాబేగం, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అంత రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**కందుకూరు, డిసెంబరు27, ప్రభాతవార్త:-** అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్న చోరుచేసుకుంది. కందుకూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారంతో కందుకూర్ ఎక్స్ రోడ్ సమీపంలోని హోండా షోరూమ్ పక్కన ఉన్న ఒక గదిలో గంజాయి ముఠా ఉన్నరన్నా సమాచారంతో దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారినుండి400గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో మొహమ్మద్ చోటు, షేక్ రాజు, మొహమ్మద్ ఆలం, మొహమ్మద్ రెహానా గా గుర్తించారు. వీరందరూ బిహార్ రాష్ట్రంలోని భగల్పూర్ జిల్లా పిర్‌పింటి ప్రాంతానికి చెందినవారుగా గుర్తించారు. వారి నుండి స్వాధీనం చేసుకున్న గంజాయిని కేసు, ముద్రలతో పోలీస్ కస్టడీలో ఉంచి, ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఇన్స్పెక్టర్ సీతారామ్ అన్నారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని కందుకూర్ సిఐ సీతారామ్ కోరుతున్నారు.

## బడికిరాని పిల్లలను బడిలో చేర్పించాలి



.

### దోమ మండల విద్యాదికారి వెంకట్

**దోమ, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** పాఠశాలలకు హజరుకాని విద్యార్థులను గుర్తించి వెంటనే పాఠశాలలకువచ్చేవిదంగా ప్రదానోపాద్యాయులు కృషి చేయాలని దోమ మండల విద్యాదికారి వెంకట్ అన్నారు. శనివారం దోమ మండల కేంద్రములోని మండల పరిషత్ కార్యలయము ఆవరణలో స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాద్యాయులతో సమావేశం నిర్వహించారుజీ సందర్భముగ పాఠశాలఎంరోల్‌మెంట్‌తరగతులవారిగా బాలబాలికల వివరాలు తెలియపరు చాలని తెలుపారు. ఎఫ్ఆర్ఎస్ ఆన్‌లైన్, ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్, లిప్ఆన్‌లైన్ ఎంట్రి, జిపిఇపిఎఫ్‌పి చేయాలని ఉపాద్యాయులకు సూచించారు. టెస్ట్‌బుక్, నోట్‌బుక్‌వర్క్, యూనిఫాం ఆన్‌లైన్‌చేయడం, మిడ్‌లైన్‌పరీక్ష ఆన్‌లైన్ చేయడం, తదితర అంశాలను జాగ్రత్తగా చేయాలని కోరారు. బడిబయటపిల్లల సమాచారం, పాఠశాలలోఉండి బడికిరాని విద్యార్థులను గుర్తించి తల్లితండ్రులతో మాట్లాడి బడికివచ్చేవిదంగాచేయాలనిఅన్నారు. మండలములో ఉన్నపాఠశాలలో మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్లు, కంపౌండ్‌వాల్, లేని వివరాలు విద్యార్తులు, ఉపాద్యాయుల వివరాలు యూడైస్ ప్రొఫైల్ చేయాలని తెలిపారు. పాఠశాలలో వంట మద్యాహ్న బోజనం వివరాలు రోజువారిగా తెలుపాలని, వంటగదుల శుభ్రత, వంటపాత్రలశుభ్రత, విద్యార్థుల గ్రేడ్‌వివరాలు తెలియపరిచి పాఠశాలలను అబివృద్దిలోకి తీసుకురావాలనితెలిపారు. దోమఇంచార్జి ప్రదానోపాద్యాయులురాములు, ఆంజనేయులుఆయాపాఠశాలల ప్రదానోప్యాయులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణంలో దీపారాధాన చేస్తున్న దృశ్యం

## గోదారంగనాయక దీపోత్సవం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ లోని శ్రీగోదాసమేత మన్నారు రంగనాయస్వామి దేవాలయంలో శుక్రవారం దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తిరుప్పావై పాశురం పఠించి భక్తులకు తెలియజేస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి విశేషపూజా, భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని మండపాన్ని అలంకరించి దీపాలు వెలిగించి ధనుర్మాస దీపోత్సవాన్ని జరిపారు. స్థానిక భక్తులు విచ్చేసి ఆలయంలో స్వామి, అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయగా దీపాలతో ఆలయం దేదీప్యమానంగా దర్శనమిస్తున్నది.

## అపదలో అండగా ఉంటాం

### సర్పంచ్ శివి బాలునాయక్



**కుల్కచర్ల డిసెంబర్27 ప్రభాతవార్త:** అపదలో ఉన్న ప్రతి కుంటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ శివి బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన విస్లావత్ శంకర్ కుమారుదు నిఖిల్ కు అపెండిక్స్ ఆపరేషన్ కావడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ శివి బాలునాయక్ నిఖిల్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలసుకున్నారు. అనంతం రూ. 2500 ఆర్థికసాయం అందజేశారు. నిఖిల్‌కుంటుంబానికి మనోధైర్యంకల్పించారు. ప్రతిపేద కుంటుంబానికిఅండగా ఉంటామని అన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి

**ధారూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందు ు వినియోగించాలని పశువైద్యాధికారి సురేందర్ కోరారు. శనివారం ధారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో మేకలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి మాట్లాడుతూ, మాట్లాడుతూ జీవాలకు వ్యాక్సిన్ వేయడం ద్వారా అవి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. గ్రామంలోని 380 మేకలకు నట్టల మందు ఇంజక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ రెడ్డి, రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు మొక్కల పంపిణీ



**ధారూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని ఆవుసు పల్లిగ్రామంలోసర్పంచ్‌మహేష్ ఆధ్వర్యంలోగ్రామస్తులకు శనివారం మొక్కల ు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తీసుకున్న ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టీఎ వెంకటదాసు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కాలుష్యకారక ఇథనాల్ పరిశ్రమచట్ట విరుద్ధం..

### జాయింట్ కమిటీ కన్వీనర్ కన్నెగంటి రవి

**మోమిన్‌పేట్, డిసెంబర్27, ప్రభాతవార్త:** వికారాబాద్‌జిల్లామోమిన్‌పేటమండలంలో ప్రతిపాదిస్తున్న కాలుష్యకర ఇథనాల్ పరిశ్రమ ప్రాజెక్టు ప్రజల జీవన హక్కులకు విఘాతం అని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజేఏసి) సహ-కన్వీనర్ కన్నెగంటి రవి అన్నారు. శనివారం వారు మిడియాతో మాట్లాడుతు మోమిన్‌పేట్ లోడిసెంబర్30న నిర్వహించ నున్న ప్రజాభిప్రాయసేకరణ నుసరైనసమాచారం లేకుండా, పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) నివేదికలో లోపాలు ఉండగానే నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమనిఆయనవిమర్శించారు. ఈ పరిశ్రమల వల్లహానికరవాయువులు, ప్రమాదకర రసాయనాలు విడుదలై భూగర్భ జలాలు, వ్యవసాయం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా నష్టపోయేప్రమాదంఉందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మోమిన్ పేటలో కాలుష్యపరిశ్రమలుస్థాపించడంరైతుల భూములకు, నీటి వనరులకు తీవ్ర హాని చేస్తుందని ఆయన తెలిపారు. నీటికొరత ఉన్నఈప్రాంతంలో కాలుష్య, నీటిఅవసరమెక్కువగా కలిగిన పరిశ్రమలకు అ నుమతులు ఇవ్వడం అన్యాయమని ఆయన



స్పష్టం చేశారు. కావున, ఇథనాల్ కంపెనీ ఏర్పాటు కోసం డిసెంబర్ 30న చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ నుతక్షణమేరద్దుచేసి, ఈకాలుష్యకర ప్రాజెక్టుకు ఇచ్చిన అ నుమతుల ు ఉపసంహరించు కోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని, జిల్లాయంత్రాంగాన్ని టిపిజేఏసి తరపున ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మోమిన్ పేట్ కాలుష్య వ్యతిరేక పోరాటకమిటీని కూడాఎ న్నుకొన్నారు. కమిటీ కోనింటి సురేష్ కన్వీనర్ గా, సోమారపు రవి కో కన్వీనర్ గా, కమిటీ సభ్యులు గా ఆర్. మహిపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వై. గీత పిఓడబ్ల్యు, రాష్ట్ర కార్యదర్శి గా వై. మహేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు గాఉప్పలి మల్కయ్య, కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంతనపల్లి రవి, ఎం. సుదర్శన్ రైతుసంఘంజిల్లా అధ్యక్షులుగా, ఆర్. నవీన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుగా, రతన్ రాజ్‌లు, స్థానికరైతునాయకులుయాదయ్య, నర్సింలు కరుణానిధి, రైతుస్వరాజ్య వేదిక నాయకులు ఆర్. రాములు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కావలి వర్మ, అలాగే మోమిన్ పేట్ మండల రైతు స్వరాజ్య వేదిక కో-ఆర్డినేటర్వి. అమరేశ్వర్, అధ్యక్షతన ముగింపులో స్థానిక మండల రెవె న్యూ ఉప తహశీల్దార్ సురేష్ కు కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.



కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి, ప్రవీణ్‌రావు, బాలేష్

## స్థానికులకే అవకాశం ఇవ్వాలి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ అంకుశాపూర్ సమీపంలోని ఏసీఈ కళాశాలలో పనిచేస్తున్న భద్రతా సిబ్బందిని తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిజెపి నాయకులు హెచ్చరించారు. కళాశాలలో బేగంపేట్ సేఫ్టీ వింగ్స్ సెక్యూరిటీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా భద్రతా సిబ్బందిని సమకూర్చుతున్నారని 30 మంది స్థానికులు పనిచేస్తుండగా విధుల నుంచి తొలగిస్తామని బాధితులు తెలియజేయడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ల బాలేష్, జిల్లా మీడియా కన్వీనర్ చలువాది ప్రవీణ్‌రావులు శుక్రవారం కళాశాలకు చేరుకున్నారు. సెక్యూరిటీ విధుల్లో ఘట్‌కేసర్, అంకుశాపూర్, ఎదులాబాద్, ఎన్ఎఫ్‌సీనగర్, మర్రిపల్లిగూడకు చెందిన వారు పనిచేస్తున్నారని వారిని తొలగించకుండా సేఫ్టీ వింగ్స్ నియామకాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని వారు కళాశాల నిర్వహకులు విజయ్‌కుమార్‌తో చర్చించారు. స్థానికులను తొలగించే నిర్ణయాన్ని విరమించుకొని 30 మందిని యధాతథంగా కొనసాగించాలని లేకుంటే ఆందోళన చేపడుతామని వారు స్పష్టం చేశారు. మాజీ వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, మెడబోయిన రాజు, పిట్టల చలం ప్రేమేందర్‌రెడ్డి, సాయిలు, కన్నబోయిన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మాట నెరవేర్చుకున్న సర్పంచ్

**మర్పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి సర్పంచ్‌గా పోటిచేశారు. గ్రామంలోని ఏ ఆడపిల్ల పెళ్లి జరిగిన పెళ్లి కానుకగా 16000 రూపాయలు ఇస్తానని గ్రామ ప్రజలకు హామీఇచ్చారు. ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించారు. శుక్రవారం నాడు సలీం కూతరు పెళ్లి జరిగింది. ఇచిన మాటప్రకారం నూతనదంపతులను ఆశీర్వదించి16000 వేలపెళ్లి కానుకను అందించారు. ఇచ్చిన మాటను నిలుపుకున్నందుకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## మేకలకు నట్టల నివారణ పందు పంపిణి



**కుల్కచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త:** పశువుల పోషించే ప్రతి రైతు జివాలకు నట్టల మందు వాడలని సర్పంచ్ శాంతి తులసిరామ్ నాయక్ అన్నారు. శనివారంమండలపరిధిలోనిపటేల్‌చెరువుతాండ గ్రామపంచాయతీలోపశు వైద్యఅధికారితో కలిసి గ్రామంలో ఉన్న మేకలకు నట్టల మందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల మొదలవుతుందని పశువులుఉన్న ప్రతి రైతు నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పట్లూర్‌లో క్రికెట్ పోటీలు




**మర్పల్లి, డిసెంబర్27ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో శుక్రవారం నాడుక్రికెట్ పోటీలను ప్రారంబించారు. మండల బిఆర్ఎస్ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో క్రికెట్‌పోటీలు నిర్వహిస్తున్నాపమని అశోక్ అన్నారు. రెండు రోజుల పాటు పోటీలు జరుగుతాయని ఆదివారం నాడు ఫైనల్ పోటి బహుమతుల ప్రధాన ఉంటుందని తెలిపారు మొదటి బహుమతిగా 10000 వేల రూపాయలు, కప్పు, రెండవబహుమతిగా50000వేలరూపాయలుకప్పుఇవ్వడం జరుగుతుందని, బెస్ట్ ప్లేయర్ బహుమతులు ఇవ్వడం జరుతుందని వారు తెలిపారు.

## జర్నలిస్టుల కోసం తెచ్చిన జిఓ నెం.252ను ప్రభుత్వం సవరించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27, ప్రభాతవార్త**

జర్నలిస్టులకోసంతెచ్చినజిఓనెం. 252నుప్రభుత్వంవెంటనే సవరించాలని ఒండుకార్డులవిధానానికి స్వస్థి పలకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ జిల్లాకలెక్టరేట్‌వద్దమేడ్చల్ జిల్లా టియుడబ్ల్యుజె(హెచ్-143) జర్నలిస్టులు ధర్నా చేశారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యుజె(హెచ్-143) జర్నలిస్టులుధర్నా చేశారు. ఈ సందర్భంగ పలువురు జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డుల కోత విధించే జిఓలను, రాష్ట్ర ప్రభుత్వం సవరించాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులహక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ 252జిఓను తెచ్చిందని వారు విమర్శించారు. ఈజిఓ వల్ల నియోజకవర్గకేంద్రాల్లో, లక్షజనాభాదాటిన పట్టణాల్లో అక్రిడిటేషన్‌కార్డులకు కోతపడుతుందని అన్నారు. ఈకొత్తజిఓవల్లమేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోనూ అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్‌కార్డులు కోల్పావలసి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ జిఓను సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోలవెంకటేశ్వర్లు, రామారావు, రవిచందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఘనంగా పల్లకీ సేవ

**షాద్‌నగర్, డిసెంబర్27, ప్రభాతవార్త:** షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూనెల్లి రమేషప్ప, ఎంసాని నర్సింలు, జి. వసంతరావు, జనార్ధన్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి. ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.